DIGITAL EDITION
నక్షత్ర
అక్షరాలా వెలుగు
19-9-2023 మంగళవారం



# అభయ'హస్తం'

ప్రజల్లోకి విజయోత్సవ సభ
ఆరుగ్యారంటీ కార్డుల పథకాలు.

## అస్సాం పిసిసి అధ్యక్షులు భూపెన్ కుమార్ బోర, కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్‌నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్

కురవి నక్షత్ర న్యూస్: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభయ'హస్తం' సోనియా గాంధీ విజయోత్సవ సభ లో ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అస్సాం పిసిసి అధ్యక్షులు భూపెన్ కుమార్ బోర, కార్యకర్తలకు సూచించారు. తుక్కుగూడ విజయభేరి సభలో తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఆరు గ్యారంటీ కార్డుల విజయోత్సవ ర్యాలీ టిఫిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో కురవి మండలంలో బలపాల లింగ్యాతండ గ్రామములో నిర్వహించారు.

ఈ సందర్భంగా డీజే పాటలకు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బిందెలను నెత్తిన పెట్టుకొని నృత్యాలతో చేస్తూ భారీ ర్యాలీతో ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ కార్డుల గురించి ప్రజలకు వివరించారు అనంతరం జరిగిన విలేకరుల . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి భూపెన్ కుమార్ బోర మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల గురించి ఆయన వివరించారు.ఆరు కార్డులను గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అందిస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మెరుగు సత్యనారాయణ జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి జిల్లా ఎస్టీసెలు ఉపాధ్యక్షుడు గుగులోత్ లాలూ నాయక్ కురవి మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ మరిపెడ బాధ్యులు కోటా వెంకటరెడ్డి చిన్న గూడూరు మండల అధ్యక్షులు గుగులోత్ బిక్కు నాయక్ దంతాలపల్లి మండల బాధ్యులు భరత్ బాబు



నరసింహులపేట మండల బాధ్యులు చంద్రారెడ్డి సిరోల్ మండల బాధ్యులు బద్రు నాయక్ నాయకులు మాలోత్ రాజ్ పుత్ శ్యామల శ్రీనివాస్ ఎడ్ల వెంకన్న బాదె వీరభద్రం,తార చంద్,అనిల్,ఉపేందర్ గౌడ్,పడితి,యువత,మహిళలు,నెహ్రూ నాయక్ అభిమానులు,కార్యకర్తలు,తటితరులు పాల్గొన్నారు

**మహాలక్ష్మి** మహిళలకు ప్రతినెల రూ.2500సాయం,రూ.500లకే గ్యాస్‌సీలిండర్, బస్సులోమహిళలకుఉచిత ప్రయాణం.

**రైతుభరోసా;**ప్రతిఏటా రైతులకు రూ.15000,కౌలురైతులకు,వ్యవసాయ కూలీలకురూ.12000 వరి పంటకు రూ.500 బోనస్

**గృహ జ్యోతి;**ద్వారాప్రతికుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

**ఇందిరమ్మ ఇండ్లు** ;ఇల్లు లేని వారికి ఇంటి స్థలంఉంటే రూ.5లక్షలు,ఉద్యమకారులకు 250 చ.గ.ఇంటి స్థలం కేటాయింపు.

**యువవికాసం;**విద్యార్థులకురూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్.

**చేయూత;**రూ.4000నెలవారీ పింఛను, 10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా .